ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 08 జనవరి, 2026 | పేజీలు : 08

## ఇందిరమ్మ చీరలు పేదింటి ఆడపడుచులకు గొప్ప వరం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ప్రజలకు అందజేయడమే, లక్ష్యంతో, ఇందిరమ్మ చీరలు, పేదింటి ఆడపడుచులకు, గొప్ప వరమని, సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో, బుధవారం, మహిళలకు, ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యసాధన తో ఆయన ముందుకు సాగుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రోండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి, మోటే వీరస్వామి, జిల్లా పాల కేంద్రం ఉపాధ్యక్షులు, దామర నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్, గుర్రం బాలరాజు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, నర్సింగ రమేష్, కొయ్యడ రామలింగం, కొర్రముల రమేష్, కుమ్మరాజుల నరసింహ, కొత్తకొండ గంగాధర్, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడిగా ఇనుగాల పదవీ బాధ్యతలు



**ప్రజాపక్షం/హనుమకొండ :** హన్మకొండ డిసిసి అధ్యక్షుడిగా ఇనుగాల వెంకట రామిరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల సమాచార శాఖల, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం గత 15 సంవత్సరాలుగా హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన మాజీ డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హన్మకొండ డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఇనుగాల వెంకటరామిరెడ్డి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ఎడి. రియాజ్, వరంగల్ మేయర్ సుధారాణి, టిపిసిసి ఉపాధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ ఇంచార్జిలు, నియోజకవర్గ ఇంచార్జిలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో

# యువత పాత్ర కీలకం



జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లో పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ నినాదంతో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి సైబర్ నేరాలపై వీడియోల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలక పాత్ర పోషించా లని అన్నారు. విద్యార్థులు అవగాహనతో పాటు బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించి, తాము నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా తెలియజేయాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వారు ఎలాంటి ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సైబర్ నేరాల నివారణపై ప్రతిజ్ఞ చేయించి, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, బాధ్యతాయుత డిజిటల్ పౌరులుగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు జరుగుతాయన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, డీటీవో సంధాన్ ,సీఐలు, ఎస్ఐలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ వాఖ్యలు అర్థరహితం : కొమ్మూరి

**ప్రజాపక్షం /జనగామ :** కేసీఆర్ వాఖ్యలు అర్థరహితం, అధికారం కల్పోయిన అసహనం, మానసిక సమతుల్యత కోల్పోయి ఆవేశంతో మాట్లాడినట్లుగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జనగామలో మాట్లాడుతూ కేటీఆర్ స్థాయి దాటి మాట్లాడారని, ఆయన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిని తీవ్ర పదజాలాలతో దూశించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాపాలన అంటే ఏమిటో, బాధ్యతాయుతమైన పాలన ఎలా ఉండాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూపిస్తున్నారన్నారు. ఇంకా అధికారంలోనే ఉన్నామన్న భ్రమలో కేటీఆర్ మాట్లాడుతున్నారని, సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉండేవారో గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. కల్లబొల్లి వాగ్ధానాలతో రెండు సార్లు అధికారంలోకి వచ్చి భూ కబ్జాలు, అవినీతి, అక్రమ సంపాదనలో రాష్ట్రాన్ని దోచుకున్న మీరా.. ప్రజల సంక్షేమాన్ని గురించి మాట్లాడేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. పది సంవత్సరాల ఆరాచక పాలన, అవినీతి పాలనకు ప్రజలు విసిగు చెంది ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారన్నారు. ప్రజలు ఇంటికి పంపడాన్ని జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో నీవు ఎక్కడున్నావ్..తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చాక వచ్చి పదవులు అనుభవించి, ఉద్యమకారులకు ద్రోహం చేసిన కేటీఆర్ దిగజారి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కబర్దార్ కేటీఆర్..మాట్లాడేడప్పుడు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలన్నారు.



# రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సేవలు అభినంద నీయం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ కొనియాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొర్లవీడులో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఫర్నిచర్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నారని ఇప్పటికే వివిధ పాఠశాలలో డ్యూయల్ డెస్క్ బెంచీలు, సైన్స్ లాబరేటరీ మెటీరియల్ , స్పోర్ట్స్ మెటీరియల్, ఫర్నిచర్ అందించి ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి కృషి చేస్తూ పరోక్షంగా విద్యార్థుల ప్రగతికి సహకార అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవల అభినందనీయమని, వారి సేవలు మరిన్ని పాఠశాలలకు విస్తరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రిసోర్స్ మొబిలైజేషన్ డైరెక్టర్ లీల సుజిత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగాలంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి తోడ్పడే విధంగా తాము గొర్లవీడు ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ అందించామని , భవిష్యత్తులో దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వస్తున్న విద్యార్థుల కోసం సైకిళ్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, గ్రామ సర్పంచ్ మందల లావణ్య, ఏఎమ్ఓ పింగిలి విజయపాల్ రెడ్డి, సీఎం ఓ రమేష్, ఆర్డిటి రీజినల్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, రుచి, ఉప సర్పంచ్ రాజ్పాల్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పార్కింగ్ బోర్డుల ఏర్పాటు

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూరు మండల పరిధిలో మేడారం జాతర 2026 పురస్కరించుకొని ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా 163 జాతీయ రహదారిపై పార్కింగ్ స్థలాలను స్థానిక ఇన్స్పెక్టర్ ఆర్. సంతోష్ కుమార్ గుర్తింపు చేసి శుభ్రం చేయడం జరిగినది. మండల పరిధిలో 163 జాతీయ రహదారిపై ఉన్నటువంటి గూడేపాడు, నీరుకుల్లా క్రాస్, కటాక్ష పూర్ వద్ద పార్కింగ్ స్థలాలను గుర్తించి పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ సుభాష్ చంద్రబోస్

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** గర్భినీస్త్రీలు, పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం షాపెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ తాళ్లపెల్లి సుబాష్ చంద్రబోస్ సందర్శించి పిల్లలకు, గర్భినీ స్త్రీలకు ఇవ్వాల్సి పాలు, గుడ్లు, బాలామృతం , వారికి ఇవ్వాల్సిన పౌష్టికాహారం గురించి అంగన్వాడి టీచర్‌ని అడిగి తెలుసుకుని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణతో మాల ఉపకులాలకు అన్యాయం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం వల్ల తెలంగాణలో సానుకూల వాతావరణం నెలకొందని, అయితే రోస్టర్‌లో ఎస్సీ మాల వర్గానికి చెందిన 26 ఉపకులాలను 1, 2, 3గా క్యాటగిరైజ్ చేసి ఎస్సీ3లో చేర్చడం వల్ల మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల నిర్వహించిన డెంటల్ పరీక్షల్లో ఒక్క పోస్టు కూడా మాల ఉపకులాలకు దక్కలేదని, అలాగే పోలీస్ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా 60 పోస్టులు భర్తీ అయినప్పటికీ మాల లేదా మాల ఉపకులాలకు ఒక్క పోస్టు కూడా రాకపోవడం బాధాకరమని తెలిపారు. విద్యారంగంలో కూడా మాల ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మరోసారి సమీక్షించి, మాల, వారి ఉపకులాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా, బుధవారం మాల సంఘం సభ్యులు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# కెటిఆర్ అహంకారి, అవివేకి

**ప్రజాపక్షం /జనగామ :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అవివేకి, అహంకారి అని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. రాహుల్ గాంధీ లాంటి నేతల్ని విమర్శించడం తన అహంకారానికి నిదర్శణమని, రాజకీయ అజ్ఞానంతో ఆయన మాట్లాడుతున్నారన్నారు. బుధవారం జనగామలోని విజయ పంక్షన్‌హాల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. రాహుల్‌గాంధీ లీడర్ కాదు రీడర్ అని, ఆయనను ఉరితీయాలని మాట్లాడడం కేటీఆర్ అవివేకానికి నిదర్శణమన్నారు. రాహుల్‌గాంధీ భారత ప్రజల కష్టాలు చదివిన లీడర్ అని, దేశంలో జరగుతున్న ఓటు చోరీని గుర్తించి ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తున్న మహా నాయకుడన్నారు. ఆయనపై విమర్శలు చేయడం సరియైంది కాదన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన వైపు నడిపిస్తున్న రేవంత్‌రెడ్డిని సైతం విమర్శించడం ఎంత వరకు సరియైందని ప్రశ్నించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రాజకీయాల గురించి ఏమీ తెలియదని కొనడం..అమ్మడం తప్ప ఏం తెలుసునని ప్రశ్నించారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ అభ్యర్థులకు ఐదు నుండి పది లక్షల రూపాయలు ఇస్తూ ఒకొకరిని అక్రమంగా బిఆర్ఎస్‌లో చేర్పించుకుంటున్నారని మండిపడ్డారు. పాలకుర్తి నుండి మూడు సార్లు గెలుపొందిన మాజీ మంత్రి దయాకర్‌రావు ఒక సామాన్య కార్యకర్త లాగా కేటీఆర్ కాన్వాయ్‌లో బండి కింద పరుగెత్తించి అవమానించింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఇది కేటీఆర్ అహంకారానికి నిదర్శణమన్నారు. రాజకీయాల్లో తలపండిన నాయకుల కడియంపై విమర్శలు చేయడం సరియైంది కాదన్నారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. . ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వై సుధాకర్, మేమళ్ల సత్యనారాయణరెడ్డి, కంచె రాములు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి, సేవాదళ్ నాయకులు సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లెల సిద్దారెడ్డి, సర్వల నర్సింగరావు, వంగాల మల్లారెడ్డి, చెంచారపు కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో బుధవారం రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో 30 మంది టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయబడినాయి. ఈ కిట్లను రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి "టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం, కోడిగుడ్లు, అవసరమైన సరుకులతో కూడిన న్యూట్రిషన్ కిట్లను హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున ఉచితంగా అందచేశామని తెలిపారు. తేదీ 06.01.2026 రోజు నుండి 06.02.2026 రోజు వరకు రెడ్ క్రాస్ భవన్, సుబేదారి, హనుమకొండ యందు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలలో లోపు అందుబాటులో ఉంటుందని,జీవిత కాల సభ్యుల జాబితా లోని మీ పేర్లు తప్పు, ఒప్పులు సరిచేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా పాలకవర్గం కోరారు. ఏమైనా సందేహాలున్నచో ఆఫీస్ 83670 56765 సెల్ నెంబర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషు మాధవ్, టిబి విభాగం సిబ్బంది,రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ సాంప్రదాయం 'ముగ్గు'



**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నడికూడ మండలం ఎంపీఓ మార్గవి విచ్చేసి మాట్లాడుతూ ముగ్గు అనేది ఇంటి వాకిలి ఇంటి లోపల అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుండి వస్తున్న భారతీయ సాంప్రదాయమని ఇంటి ముందు పేడ నీటితో కల్లాపి జల్లి తడిగా ఉండగానే పిండితో ముగ్గులు వేస్తారనీ,ఇవి ఎక్కువగా స్త్రీలు వేస్తారనీ,గచ్చులు వేసిన ఇంటి వెలుపలి,లోపలి భాగాలలో ముగ్గు రాళ్ళను గాని,సుద్ధముక్కలను గాని తడిపి వేస్తారని తెలిపారు.

**ప్రైవేటుకు దీటుగా చర్లపల్లి పాఠశాల..**

నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఫోటోతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి హనుమంత రావు,ఎంపీఓ మార్గవి విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో లకవత్ దేవ,పుల్లూరి రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ కందికట్ల రమ,అంగన్వాడీ టీచర్స్,తల్లులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.10వేల జరిమానా

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** వారం రోజుల క్రితం డ్రంక్ అండ్ డ్రైవ్ యందు దొరికిన హైధరాబాద్‌కు చెందిన వరూనిధి దేవేందర్, బీమిడి వెంకటేశ్వర్‌రెడ్డి ఇద్దిరికీ బుధవారం జనగామ కోర్టులో ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానాతో మొత్తం రూ.20వేల జరిమానా విధించడం జరిగింది. కావున ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి దొరికితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని, కావున డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడుపకూడదని ఎస్ఐ సృజన్ కుమార్ హెచ్చరించారు.

# తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్నమదూర్ పంచాయితీలో మంచినీటి బోరు మోటార్ పాడైపోయి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుండగా స్పందించిన సర్పంచ్ మైదం జోగేశ్వర్ గ్రామంలో గల బోరు కొత్త మోటార్ తెచ్చి మరమ్మత్తులు చేయించి వాడకలోకి తీసుకొచ్చారు. మరమ్మత్తులు చేయించినందుకు స్థానికులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి క్రాంతి కుమార్, వార్డు సభ్యులు మౌనిక, వాటర్ మెన్ నర్సయ్య, గ్రామ పంచాయితి సిబ్బంది, పాల్గొన్నారు.

# ఓవర్ స్పీడ్‌పై స్పెషల్ డ్రైవ్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం రఘునాథపల్లి టోల్గేట్ దగ్గర ఓవర్ స్పీడ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాహనదారులకు పరిమితిని మించి వేగంతో వెళ్లకూడదని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ మహేష్‌గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డ్స్ శ్రీను, రణదీర్, సాంబమూర్తి పాల్గొన్నారు.

# క్రీడా జ్యోతి ర్యాలీ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న సీఎం కప్ 2025లో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనుట కోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీని నిర్వహిస్తుందని జిల్లా యువజన క్రీడల అధికారి కోదండరాములు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు నెహ్రూపార్క్ నుండి కలెక్టరేట్ వరకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. కావున ఈ క్రీడా జ్యోతి ర్యాలీలో జిల్లాలోని క్రీడాకారులు, యువత,, ప్రజాప్రతినిధులు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలన్నారు.

# నూతన విద్యుత్ స్తాంబాలను ఏర్పాటు చేయించిన సర్పంచ్ పెద్ది

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో ఇంతకు ముందు ఉన్న విద్యుత్ స్తంబాలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతుండగా స్థానిక సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ లైన్‌మెన్ నర్సయ్యకు వివరించి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా మరికొన్ని విద్యుత్ స్తంబాలను ఏర్పాటుచేయించారు. వారి వెంట గ్రామ వార్డు సభ్యులు రమేష్, శ్రీను, నాయకులు,పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ లే ఔట్లు

**ప్రజాపక్షం/దామెర:** మండల కేంద్రంలోని తక్కళ్లపహాడ్ గ్రామ పరిధిలో అనుమతులు లేకుండానే అక్రమ లే ఔట్లు వెలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై బహిరంగంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని తక్కళ్లపహాడ్ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతూ ప్లాట్ల విక్రయం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. తక్కళ్లపహాడ్ శివారులో కొందరు ప్రభుత్వం అనుమతులు తీసుకోకుండా నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వెంచర్లు వేస్తున్నారు. కుడా సంస్థ నుంచి కాని గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్లాట్లుగా విభజించి అడ్డంగా అమ్మకాలు జరుపుతు సొమ్ము చేసుకుంటున్నట్లు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రజలు బహిరంగంగా గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ లే ఔట్లపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ధర్మారెడ్డిని వివరణ కోరగా.. తక్కళ్లపహాడ్ గ్రామ పరిధిలో కుడా అనుమతులు లేకుండా లే ఔట్లు చేస్తే హద్దు రాళ్ల తొలగించడంతోపాటు చర్యలు తప్పవన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో సంకల్ప్ ప్రైమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** విక్రియేటివ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పరకాలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సంకల్ప్ ప్రైమ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు, ఐదు వెండి పతకాలు, రెండు రజత పతకాలు సాధించారు. ఇందులో భాగంగా అద్వైత, ఆద్య బంగారు పతకాలు, ఆద్రిక, సుహాల్, అనుగ్నశ్రీ, చైత్రిక, కౌశల్ వెండి పతకాలు, అభిసారిక, దర్శన్ రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ లో బుధ వారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి పత కాలు సాధించిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్స్ ఏం.ఎస్.మూర్తి, శివనారాయణ, ప్రిన్సిపాల్ భవిత, కరాటే మాస్టర్ దిలీప్ అధ్యాపక బృందం విద్యార్థు లను అభినందించారు.

## మహిళా మోడల్ గ్రామపంచాయతీగా ఎడపల్లి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మహిళా మోడల్ గ్రామపంచాయితీగా ఎడపల్లి గ్రామపంచాయితీ ఎంపికైనట్లు సర్పంచ్ మోతె నీలారాణి సాంబయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు.మహిళా సాదికా రత,గ్రామాభివృద్ధి,ఉత్తమ పాలన విధానాలపై మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే సమావేశానికి సర్పంచ్ నీలా రాణి సాంబయ్య పాల్గొననున్నట్లు తెలిపారు.గ్రామపంచాయితీలో మహిళా నాయక త్వాన్ని ప్రోత్సహించడం,మహిళా స్వయంసహా యక సంఘాల బలోపేతం,బాలికల విద్య,మహిళల భద్రత,ఆరోగ్యం,పరిశుభ్రత వంటి రంగాల్లో అమ లౌతున్న కార్యక్రమాలకు గాను జాతీయ స్థాయిలో ఎడపల్లి గ్రామపంచాయితీ గుర్తింపు లభించిందని తెలిపారు.రాష్ట్రం నుండి 13 మంది ఎంపిక కాగా అందులో ఎడపల్లి ఒకటని,జాతీయ స్థాయిలో గ్రా మ అభివృద్ధి నమూనాను వివరించే అవకాశం రా వడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు బూతు పురాణాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆ ర్ఎస్ పార్టీలు బూతు పురాణాలు తగ్గించుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేట సీపీఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటి సభ్యురాలు మన్నే లక్ష్మి కల్పన అధ్య క్షతన సీపీఎం మండల కమిటి సమావేశం జరి గింది. ఈ సమావేశానికి కనకారెడ్డి హాజరై మాట్లా డుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజాస సమస్య లపై చర్చించకుండా ఒకరిపై ఒకరు బూతులు తిట్టు కుంటూ అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే హోదా మర్చిపోయి రాష్ట్ర అభివృద్ధి కోసం అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు పనిచేయాల్సింది పోయి సమయం వృథా చేస్తున్నారన్నారు. ప్రజా సమస్య లను పరిష్కరించే విధంగా చర్చలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, పార్టీ మండల కమిటి సభ్యులు రవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, బలరాములు, బాలనారా యణ, నర్సింహులు, రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గుడియమ్మ గుడికి మహర్దశ

**ప్రజాపక్షం/వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలో గల గుడియమ్మ గుడికి మహర్దశ కలిగింది. ఎన్నాళ్లుగా వర్షాలకు, ఎండలకు తడుస్తూ నిర్లక్ష్యానికి గురైన ఆలయానికి ఎట్టకేలకు శాశ్వత నిర్మాణం చేప ట్టారు. బుధవారం గుడి నిర్మాణ పనులను అధికారి కంగా ప్రారంభించారు. ఇన్నాళ్లుగా సరైన భవనం లేక గుడియమ్మ ఆలయం దయనీయ స్థితిలో ఉండేది. వర్షా కాలంలో నీరు గుడి ఎదురుగా ఉన్న కాలువలో చేరడం, వేసవిలో ఎండ వేడి కారణంగా భక్తులు పూజలు నిర్వ హించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం నేడు ప్రారంభమైన నిర్మాణ పనుల్లో పలు సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. పనులు పూర్తయిన అనంతరం భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో దర్శనం కల్పించనున్నారు. గుడి నిర్మాణం ప్రారంభం కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరి



శాయి. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి చెందా లని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్య క్షుడు చేన్నోజు శ్రీను ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి ఉప సర్పంచ్ రాజు వార్డ్ నెంబర్లు నల్ల.కోటి, సునీల్, శ్రావణ్,కోటి, సీనియర్ నాయకులు రాజ్ రెడ్డి ,జాకీర్, కురెల్లి సాంబయ్య, బుస గణేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను వెలికి తీసే పత్రిక ప్రజాపక్షం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ప్రజా సమస్యలను వెలికి తీసి పత్రికగా ప్రజాపక్షం పత్రిక ముందు వరుసలో నిలు స్తుందని వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు, హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం స్థానిక ఎస్సై శ్రీనివాస్ అన్నారు. బుధవారం వరదన్నపేట మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై సాయిబాబా తో ప్రజా పక్షం పత్రిక వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బిర్రు కరు ణాకర్ తో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవి ష్కరించారు. అనంతరం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పస్తం శ్రీనివాస్ తో కలిసి ప్రజాపక్షం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లా డుతూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి ముందు వరసలో నిలుస్తుందఅన్నారు. నేటి సమా



జంలో సోషల్ మీడియా డిజిటల్ మీడియా వైపు ఆకర్షి తులవుతుంటే. నిజాన్ని నిర్భయంగా తెలిపేందుకు ప్రజాపక్షం పత్రిక ముందు వరుసలో నిలుస్తుందని గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడే ఈ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి అక్షరం ప్రజల కోసం రాస్తున్న ప్రజా పక్షం యాజమాన్యానికి రిపోర్టర్స్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు హౌస్ హెడ్స్ యూనిఫామ్ కిట్స్ పంపిణీ

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సత్తయ్య ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి పాఠశాల విద్యార్థులకు హౌజ్ మెడ్స్‌కు ప్రభుత్వం అందించిన ప్రత్యేక యూనిఫాంతో కూడిన కిట్స్‌లను అందిం చారు ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల అభివృద్ధికి ఎల్లవేలలా తనవంతు సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు...



**రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక....**

ఈనెల 8,9,10వతేదీలలో వనపర్తి జిల్లాలో జరిగే 69 ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు వేలేరు మండలకేంద్రా నికి చెందిన జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో పదవతర గతి చదువుతున్న ఎం రేణుక,చంద్రిక,అమూల్య అనే ముగ్గురు విద్యార్థులు ఎంపికైనందుకు మండలవిద్యా శాఖ అధికారి మొగిళి చెర్ల చంద్రమౌళి,పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు ఎం సత్తయ్య,ఫిజికల్‌డైరెక్టర్ పి సునీల్ అభినందనలు తెలిపారు.ఈసంధర్భంగా వారుమాట్లా డుతూ వరంగల్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున అభినందనలు తెలుపుతూ విద్యార్థులు క్రీడలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు తల్లదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసు కురావాలని ఆశీర్వదించారు.

## స్ట్రోక్‌ను నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంగవైకల్యం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :**మెదడు సంబంధిత పక్ష వాతం (స్ట్రోక్) అత్యంత ప్రమాదకరమైన వైద్య అత్యవ సర పరిస్థితి అని, దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం లేదా శాశ్వత అంగవైకల్యం కలగవచ్చని వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు హెచ్చరించారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడటంతో పాటు పూర్తి ఆరోగ్యా నికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.స్ట్రోక్ బాధితులకు వేగవంతమైన, సమగ్ర వైద్యం అందించేం దుకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో 24 గంటల అత్యవసర విభాగం, ప్రత్యేక న్యూరాలజీ బృందం, అధు నాతన డయాగ్నస్టిక్ సదుపాయాలు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.డాక్టర్ ప్రియాంక, కన్స ల్టెంట్ న్యూరాలజిస్ట్ మాట్లాడుతూ "స్ట్రోక్ చికిత్సలో 'టైమ్స్ ఇస్ బ్రెయిన్' అనే సూత్రం అత్యంత ముఖ్యమై నది. మెదడుకు రక్తప్రసరణ నిలిచిన ప్రతి నిమిషం లక్ష లాది మెదడు కణాలు నశిస్తాయి. అందుకే లక్షణాలు ప్రారంభమైన తొలి 4.5 గంటల గోల్డెన్ అవర్లో ఆసుప త్రికి చేర్చడం అత్యవసరం. మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక థ్రోంబోలిసిస్ చికిత్స ద్వారా రక్తపు గడ్డలను కరిగించి, శాశ్వత అంగవైకల్యం రాకుండా రోగిని రక్షించగలుగుతున్నాం" అని తెలి పారు.డాక్టర్ దినేష్, కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ మాట్లాడుతూ "అకస్మాత్తుగా ముఖం ఒకవైపు వంగిపో వడం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబ డటం, చూపు మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎమర్జెన్సీ విభాగానికి రావాలి. మెడికవర్ హాస్పిటల్స్‌లో 24/7 సీటీ,ఎంర్ఐ స్కానింగ్ సదుపాయాలు, ప్రత్యేక స్ట్రోక్ ఐసీయూ ఉండటం వల్ల వేగవంతమైన నిర్ధారణతో తక్షణ చికిత్స అందించడం సాధ్యమవుతోంది" అని తెలి పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక (న్యూరాల జిస్ట్), డాక్టర్ దీపక్ (క్రిటికల్ కేర్), డాక్టర్ దినేష్ (ఎమ ర్జెన్సీ మెడిసిన్), డాక్టర్ శుశాంత్ (రేడియాల జిస్ట్),డాక్టర్ అనిత డి ఎం ఎస్ పాల్గొని, అత్యాధునిక వైద్య సేవలపై వివరించారు.

## పీచర సమ్మక్క సారక్క జాతర సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామశివారులో మినిమేడారంగా పిలువబడుతున్న సమ్మక్క,సారక్క జాతర సన్నాహక సమావేశాన్ని ఎంపిడిఒ లక్ష్మీప్రసన్న ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధప్రభుత్వశాఖల అధికారులు, ప్రజాప్రథినుధులు హాజరై త్వరలో జరుగబోవు సమ్మక్క, సారక్క జాతర నిర్వహణ పట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాలని పలుసూచనలు చేశారు ఈకార్యక్ర మంలో ఎంపిడిఒ లక్ష్మీప్రసన్న,తహాశీల్దార్ హెచ్ కోమి,ఆర్‌డబ్ల్యు డిఇ, ఎఇ, విద్యుత్‌శాఖ ఎఇ కుమారస్వామి, వైద్యసిబ్బంది అధికా రులు, గ్రామసర్పంచ్ అనితనర్సింగారావు, ఉపసర్పంచ్ ప్రశాంత్, చైర్మన్ శివరాత్రి రమేష్, వైస్‌చైర్మన్ సట్ల రవి, జల్తారి కనుకయ్య,డైరె క్టర్లు, మాజీచైర్మన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్... అహంకారం తగ్గించుకో

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** జనగామ పట్టణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయ కులు జంగిటి విద్యానాథ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల అధికారంలో జనగామ అభివృద్ధిని విస్మరించిన కేటీఆర్‌కు నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. కేటీఆర్ తన అహంకార పూరిత మాటలు కట్టిపెట్టాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మా సీఎం రేవంత్‌రెడ్డి గ్రామ స్థాయి నుంచి పోరాటాలు చేసి ఈ స్థాయికి ఎదిగారని, అలాంటి ప్రజా నాయకునిపైగానీ, రాహుల్‌గాంధీపై గానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్పటికే ప్రజలు తమ ఓటు ద్వారా కేటీఆర్ అహంకారానికి సమాధానం చెప్పారని భవిష్య త్‌లో ఆ పార్టీకి ఉనికి ఉండదని ఆయన పేర్కొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న యూరియా పంపిణీ ప్రక్రియ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రైతులకు యూరియా సరఫరాలో పార దర్శకత, సౌలభ్యం, సమయపాలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపె ట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా జిల్లాలో యూరియా పంపిణి ప్రక్రియ విజయవంతంగా ఎలాంటి అంతరాయాలు లేకుండా కొన సాగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యూరియా యాప్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 140737 యూరియా సంచులు బుక్ చేయబ డగా వాటిలో 115633 సంచులను రైతులు కేవలం 15 రోజుల వ్యవ ధిలో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం యూరియా లభ్యత, సరఫరా, విక్రయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు అందరు యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరు ఎన్నికల ఖర్చు వివరాలు అందజేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయితి ఎన్నిక లలో పోటీ చేసిన అభ్యర్థులందరు ఖర్చు వివరాలు అందజేయాలని ఎంపీడీవో వి వేదవతి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ పంచాయితి ఎన్నికలలో సర్పంచ్, వార్డు మెంబర్‌లుగా గెలుపొందిన, ఓడిపోయిన వారి యొక్క ఎన్నికల ఖర్చుల వివరాలు, మీ యొక్క ఎన్నికల బ్యాంకు ఖాతా వివరాలు నిర్ణీత సమయంలో ఒక వారం లోగా మండల పరి షత్ కార్యాలయంలో అందజేయలన్నారు.

## హేమాచలుని వరపూజకు ఆహ్వానం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ హేమాచల శ్రీలక్ష్మి నృసింహా స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మ వార్ల వరపూజ మహోత్సవం మల్లూరు గ్రామంలో జనవరి 15న జరు గును స్వామి వారి వరపూజ మహోత్సవనికి తెలంగాణ రాష్ట్ర పంచా యతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ను మల్లూరు హేమాచల శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి దేవస్థానం ఈఓ రెవెల్లి మహేష్ ఆహ్వానించి అనంతరం శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వరపూజ వాల్ పోస్టర్ లు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తు జిల్లా, నియోజకవర్గ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పట్టించుకోవడంలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ) రాష్ట్ర నాయకులు, వరంగల్ పార్లమెంట్ కంటెస్టెంట్ ఎస్ పీ కే సాగర్ ఆరోపించారు. ఈ విషయంపై ఆయన జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ ప్రైవేటు హాస్పిటల్ గత 30 రోజులుగా నడుస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పట్టణంలో ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రి ఎలాంటి సెట్ బ్యాక్స్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై డిఎం అండ్ హెచ్ ఓ అపారమైన ప్రేమ చూపిస్తున్నాడని, జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు హాస్పిటల్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పార్కింగ్, బిల్డింగు అనుమతి కనీస వసతులు లేకుండా 30 రోజులుగా వైద్య సేవలు అందిస్తున్న చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రైవేటు ఆసుపత్రి విషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అనేకమార్లు మెమోరండం, ఫిర్యాదుల రూపంలో ఇచ్చిన చర్యలు శూన్యమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య దోపిడి పై అనేకసార్లు డిఎంహెచ్, అట్లాగే కలెక్టర్ కు, హెల్త్ డైరెక్టర్ కు ఫిర్యాదులు చేయడం జరిగిందని అయినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ విషయంపై కాలయాపన చేస్తూ దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారని, లేదంటే ఈ ఆసుపత్రుల్లో మీకేమైనా పార్ట్నర్ షిప్ ఉందా అని డిఎంఅండ్‌హెచ్ఓ ను ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోని నియోజకవర్గ ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈ సందర్భంగా ఎస్పీకె సాగర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఆర్పి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్లాంకెట్లు అందజేత



**ప్రజాపక్షం/జనగామ:** నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలపడం కోసం తన వద్దకు వచ్చే వారు బోకేలకు బదులు విద్యార్థులకు అవసరయ్యే వస్తువులు తీసుకురావాలని కలెక్టర్ కోరిన నేపథ్యంలో వారి కోరిక మేరకు తెచ్చిన బ్లాంకెట్లను బుధవారం స్టేషన్‌ఘనపూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల, బాలికల బిసి హాస్టల్ విద్యార్థులకు అందజేశారు. చలి విపరీతంగా ఉన్న ఈ పరిస్థితిలో తమకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవనానికి స్థలాన్ని కేటాయించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను హన్మకొండ నక్కలగుట్ట లోని స్వగృహంలో జనని మండల సమాఖ్య మహిళా సంఘాల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా ఆర్థికంగా వారి కాళ్ళపై వాళ్ళు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తపల్లిగోరి మండల తహసీల్దారు కు ఫోన్ చేసి మహిళా మండల సమాఖ్యకు అవసరమైన భూమి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వీవోఏ ల మండల సమాఖ్య సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవోఏ ల మండల సమాఖ్య అధ్యక్షులు సర్వు కుమారస్వామి, జనని మండల సమాఖ్య అధ్యక్షులు శోభ, సెక్రటరీ సుమలత, ట్రెజరరీ మమత, విజయ, స్వర్ణలత తదితరులు ఉన్నారు.

## డిటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/గూడూరు:** మహబూమబాబాద్ జిల్లా గూడూరు మండలం జడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో డిటిఎఫ్ గూడూరు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఆధ్వర్యంలో 2026 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రవికుమార్ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ గెజిటెడ్ హెడ్మాస్టర్ సత్యనారాయణ జడ్పిహెచ్ ఎస్ గర్ల్స్ గూడూరు గెజిటెడ్ హెడ్మాస్టర్ సుజాతాలు డైరీ ని ఆవిష్కరించండం జరిగింది. ఈసందర్భంగా గూడూరు మండల శాఖ డిటిఎఫ్ అధ్యక్షుడు బోడ దూప్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో మరింత శ్రద్ధ వహించాలని పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని అన్నారు. బకాయి ఉన్నటువంటి డిఏలను విడుదల చేయాలని మెరుగైన పిఆర్సిను ప్రకటించి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యధర్శి ఇస్లావత్ చందా జిల్లా ఉపాధ్యక్షుడు ఈసం లక్ష్మయ్య గుంటి శ్రీనువాస్ గజ్జి మల్లయ్య హరిశంకర్ యాకయ్య పాల్గోన్నారు.

## కొత్త సర్పంచ్‌ను ఆందోళనకు గురిచేయొద్దు



**ప్రజాపక్షం/ములుగు:** కొత్తగా కొలువుదీరిన గ్రామ సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆందోళనలకు గురి చేయద్దని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటియూసి నాయకుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో కొత్తగా కొలువుదీరిన సర్పంచ్‌లు, పాలకమండళ్లు గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆందోళనలకు గురి చేయకుండా భయభ్రాంతులకు గురి చేయకుండా పని చేయించుకోవాలని సూచించారు. అలాగే వారికి రావాల్సిన వేతనాలు కూడా పెండింగ్ లేకుండా సకాలంలో చెల్లించే విధంగా కృషి చేయాల్సిందిగా తెలియజేస్తామన్నారు. అలాగే కొన్ని జిపిలలో జరుగుతున్న సంఘటన దృష్టితోని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కనుక గ్రామ పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకొని పనులు చేయించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్య, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిమే సదయ్య, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వెలుగులోకి తేవడానికి బస్తీ బాట

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను గుర్తించడానికి బస్తి బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, బిఆర్ఎస్ పాలనలోనే భూపాలపల్లి అభివృద్ధి చెందిందని, కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి ని జిల్లా చేసిన ఘనత కెసిఆర్ దని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు కార్ల మార్క్స్ కాలనీ లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా గండ్ర మాట్లాడుతూ కు గ్రామంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా చేసి, పది సంవత్సరాలు జిల్లాకు మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కలెక్టర్ ఎస్పీ కార్యాలయాలను నిర్మాణం చేసి భూపాలపల్లి మున్సిపాలిటీని బిఆర్ఎస్ హయంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో గతంలో మంచినీటి సమస్య ఉండేదని, భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గోదావరి జలాలు అందించిన ఘనత కేసిఆర్ దని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 33 జిల్లాలు ఏర్పాటు చేసి ఇప్పటికే పది సంవత్సరాలు గడుస్తుందని, ఇంత కాలం తర్వాత మళ్లీ జిల్లాలపై కొత్త ముచ్చట్లు ఎందుకు తెరపైకి తెస్తున్నారు? దీని వెనుక ఉద్దేశ్యం ఏమిటి? అనే ప్రశ్నలకు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. మెదలు వంచి ఇచ్చిన హామీలు అమలయ్యేలా చేసేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ ఎప్పుడు ప్రజలకి అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కుమార్ రెడ్డి, సెగ్గం సిద్దు, మేకల మల్లేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మేడారం అమ్మవార్లకు ప్రత్యేక మొక్కులు చెల్లించిన బిఎస్‌పి స్టేట్ కోఆర్డినేటర్



**ప్రజాపక్షం/ములుగు:** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ తల్లులను బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద్ రావు, జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్‌లు బుధవారం ప్రత్యేక దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మేడారంలో జరిగే అభివృద్ధి పనులను పరిశీలించి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేలా చూడాలని జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్‌ను, డిఎస్‌పి రవీందర్‌ను కోరారు. మేడారం జాతర సాంప్రదాయం ఉట్టి పడేలా ఇక్కడి కట్టడాల నిర్మాణం ఉందని తెలిఆపరు. మేడారం జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల సౌకర్యార్థం మినీ వాటర్ ట్యాంక్‌లు, పబ్లిక టాయిలెట్స్ అధికంగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జోనల్ ఇన్‌చార్జి వైనాల కార్తీక్, ములుగు జిల్లా నాయకులు పసులది ముకేష్, కోయిల అజయ్, కాకి వేణు, కలువల నరేష్, పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో మెరిగిన బాలాజీ విద్యార్థులు



**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఖమ్మంలో జరిగిన డబ్ల్యూఎఫ్ఎస్‌కెఓ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొన్న 5, 6, 7వ తరగతులకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు లాస్య, ఆరాధ్య, హాసిని, అచ్యుత్ కిరణ్, అకుల్ చైతన్య, నవనీత్, సాత్విక్‌లు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. అందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రజినీకాంత్ మాట్లాడుతూ వ్యక్తిగత రక్షణకు కరాటే చాలా ముఖ్యమని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ అభినందన సభకు పాఠశాల యజమాన్యులు డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ట్రెజరరీ వనజ మేడం, అబ్జర్వర్ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లక్ష్మీ పురం గ్రామానికి చెందిన బానోత్ కిషన్ తల్లి బానోత్ లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న లక్ష్మీ పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ కిషన్ కుటుంబానికి 50 కిలోల రైస్ బ్యాగ్‌ను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాంకుడోత్ నవీన్ నాయక్ మాజీ సర్పంచ్ అజ్మీర లింగయ్య నాయక్ మాజీ వార్డు సభ్యులు భానోత్ హరిలాల్ అజ్మీర అశోక్ రాంబాబు అనంద్ దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నవడ్ల బోనస్ ఎక్కడ?

రైతుబంధు రాలే?

రైతు రుణమాఫీ కాలే?

వ్యవసాయం చేసేది ఎట్లా?

**ప్రజాపక్షం/నిజాంపేట్:** సన్న వడ్లు పండించిన రైతులకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రైతులకు తెలియజేయడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన జిట్టి రమేష్ దాదాపు 15 ఎకరాల వరకు సన్న రకం వడ్లను వేయడం జరిగిందనీ దాదాపు 400 కింటల్లా సన్నరకం వడ్ల పైసలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము ప్రకటించిన రైతు బంధు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. యాసంగి పంటలు పండించాలి అంటే పెట్టుబడికి డబ్బులు అవసరం అని అదేవిధంగా యూరియా కూడా సరిపోయేటంత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని డిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు ఎరువుల గురించి ఎలాంటి దిగులు లేకుండేదని వ్యవసాయం చేయాలంటే ప్రస్తుతము యూరియాఎరువులు సమయానికి ఇవ్వడం లేదని, సరిపడేటంత ఇవ్వడం లేదని తెలిపారు. అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే 500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేయాలని అదే విధంగా రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాను అన్నారు.

**1)వెంటనే బోనస్ 500 ఖాతాలో జమ చేయాలి,**

**2) 2 లక్షల రుణమాఫీ చేయాలి.**

**3)రైతుబంధు జమ చేయాలి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తామన్న పథకాలను వెంటనే అమలు చేయాలని, ఇప్పటికీ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని



ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సన్న వడ్ల బోనస్ 500 రూపాయలను రెండు లక్షల రుణమాఫీని రైతు బంధువును రైతుల ఖాతాలో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

# కాంగ్రెస్ సర్పంచ్‌ల మద్దతుతో ఫోరం ఏర్పాటు

కొడిపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు

మెదక్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** ముందుగానే అధికార పార్టీ మండల సర్పంచ్ల ఫోరం అందరి సర్పంచుల ఆమోదం మేరకు బహిరంగంగా ప్రకటిస్తే బిఆర్ఎస్ పార్టీ దిగజారి మద్దతు లేకున్నా సర్పంచ్ భర్త హాజరుతో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఎంపిక చేసినట్లు ప్రకటన చేయడం అది బిఆర్ఎస్ పార్టీకే చెల్లుతుందని జిల్లా సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఎద్దేవ చేశారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ల ఆమోద తీర్మానం మేరకు తనను మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా గత వారం రోజుల క్రితం ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. తమ పార్టీలోని కొందరు తమ ఎదుగుదలను చూసి ఓర్వజాలక దొంగ దారిన కాంగ్రెస్ గెలుపొందిన సర్పంచ్ల భర్తలను బలవంతముగా తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు మద్దతు తెలిపిస్తూ, సర్పంచ్ల ఫోరం అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగినట్లు స్వయానా మహిళా సర్పంచులు ఆరోపించడం జరిగిందన్నారు. జాజి తాండ సర్పంచ్ శోభ హరి సింగ్ బి.ఆర్.ఎస్ ఏర్పాటు చేసిన సర్పంచ్ల ఫోరం ఎంపిక కు వెళ్లకున్న తన మద్దతు తెలిపినట్లు ప్రకటన చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచింది కేవలం 12 మంది సర్పంచులైన, కాంగ్రెస్ సర్పంచులను భయభ్రాంతుల గురిచేసి అవాస్తవాలను ప్రచారం చేయడం బిఆర్ఎస్ పార్టీకే సిగ్గు చేటు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అనుభవిస్తూ, టిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా పనిచేసే నాయకులు తమ వక్రబుద్ధిని మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కౌడిపల్లి సర్పంచ్ల ఫోరం అధ్యక్ష ఆమోద తీర్మాన పత్రాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, తనపై కక్ష పూరిత సాధింపు చర్యలు భాగంగా టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన వారి పై ఫిర్యాదు చేస్తానని



ఆయన తెలిపారు. కౌడిపల్లి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిని తానేనని చందం కృష్ణ గౌడ్ తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ చేసే తప్పుడు ఆవాస్త ప్రచారాలని ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు తండా సర్పంచ్ మూడ్ ధన్సింగ్ నాయకులు, అల్మాయిపేట మల్లేశం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తిమ్మాపూర్ పోచయ్య , యువజన కాంగ్రెస్ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా, బచ్చలి నాగరాజ్ ఓబలాషి కౌడిపల్లి ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, రమేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు ,రాగుల భూమయ్య పటేల్, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందజేయాలి : టి పి టి ఎఫ్



**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ లకు హెల్త్ కార్డులు అం దించే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యాన్ని కల్పించాలని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి అన్నారు బుధవారం రేగోడ్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో టి ఫి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ప్రభుత్వం పిఆర్సి ప్రకటించి వెంటనే అమల చేయలని పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యాదగిరి సంగయ్య చంద్రర్‌శేఖర్ ఉన్నారు.

## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించారు. గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ మరియు ఉప సర్పంచ్ పాగాల దేవరాజ్ గారిని సన్మానించడం జరిగింది.పద్మశాలి సంఘ అధ్యక్షులు మెట్టు రాజేందర్, ఉపాధ్యక్షులు పోతున్న రాజు, క్యాషర్ గోశిక సతీష్, మురళి, శ్రీనివాస్, పాండురంగం, గణేష్ శంకరయ్య, బాలనర్సు, మెట్టు శంకరయ్య పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ సర్కార్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** తెలంగాణ సర్కార్ మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేసిందని టిపిసిసి మైనార్టీ నేత వహిద్‌ఖాన్ అన్నారు. మైనార్టీల అభివృవద్ధికి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తుందన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ రెండు పథకాలను ప్రారంభించిందన్నారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్‌తో ఇందిరమ్మ మహిళ మైనార్టీ యోజన. వితంతు,విడాకులు పొందిన మహిళలు,అవివాహితులు మహిళలు తన సొంత వ్యాపారానికి 50 వేల అర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఫకీర్,దూదేకుల వారికి జీవనోపాధి కొరకు మోపెడ్ వాహన కొనుగోలుకోసం లక్ష రూపాయల రాయితీ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈస్కీంలో అర్హులైన వారందరు ఈనెల 10వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మైనార్టీల అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మానకొండూర్ నియోజకవర్గ ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణకు రాష్ట్ర ఎస్‌సి సెల్ చైర్మెన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంధర్భంగ బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలను జరుపుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎంఎల్ఏ ఎస్‌సి సెల్ చైర్మెన్‌గా అవకాశం ఇచ్చి నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓగ్గు దామోదర్,వివిధ ప్రజా సంఘాల నాయకలు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన

ఎస్ఐ బి.సౌజన్య

**ప్రజాపక్షం/బెజ్జంకి:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ బి.సౌజన్య సూచించారు.బుధవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలు,ఫేక్ కాల్స్,అనుమానస్పద లింకులు,ఓటిపిలు ఓపెన్ చేయకూడదని తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్, cybercrime .gov.in ద్వారా పిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రల నియమాలను పాటించాలని ఎస్ఐ బి.సౌజన్య అన్నారు.బుధవారం మండల పరిధిలోని గుండారం రోడ్డులో ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేపట్టారు.

## బిసి సబ్ ప్లాన్‌ను సక్రమంగా అమలు చేయాలి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు కాటికె అశోక్ ఆధ్వర్యంలో బీసీలకు బీసీ సబ్ ప్లాన్ ఆమోదించాలని మండల తాహసిల్దార్ శ్రీనివాస్ కు బీసీ సబ్ ప్లాన్ సంబంధించి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహాసిల్దార్ కు వినతిపత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు హిమంపురం యాదగిరి గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ మంకిడి రాములు ముదిరాజ్, మెదక్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ పోతుల రవీందర్, మెదక్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కమలయ్య సురేష్,అధికార ప్రతినిధి శేఖర్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, మెదక్ మండల అధ్యక్షులు కత్తుల తిరుపతి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బర్దిపూర్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండలం బర్దిపూర్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు ఎంజీఎస్ ఫంక్షన్ హాల్ యజమాని దేవభూషణం బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ పి.విష్ణువర్ధన్ రెడ్డి, బర్దిపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ పి.సాయి బాబా, ఉప సర్పంచ్ ఈ.శంకరయ్య వార్డు సభ్యులు వడ్ల మంగమ్మ, పి.రాధ, బి.స్వప్న, డి.అంజయ్య, గోపాల్ మాజీ ఉప సర్పంచ్ పెంటయ్య, జి.కిష్టయ్య, కొండయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ ఇస్తారి, దుర్గయ్య తదితరులు హాజరయ్యారు. గ్రామ ప్రజాప్రతినిధులను గౌరవించినందుకు ఎంజీఎస్ ఫంక్షన్ హాల్ యజమాని దేవభూషణం కి బర్దిపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేగోడ్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండలం లో సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటు మియా ఎన్నుకున్నారు బుధవారం రేగోడ్ మండలం లో నిగజవాడ గ్రామంలో టీపీసీసీ మెంబర్ మునుర్ కిషన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా దిగంబరావ్ సర్పంచ్ ఫోరం ఎన్నిక జరిగింది ఉధ్యక్షుడు ఆనంద్ ప్రధాన కార్యదర్శిగా పండరి కోశాధికారి సంగ్యియాక్ ఎన్నుకున్నారు మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు పిర్యినాయుక్ సంగ్యియాక్ సంగమేశ్వర్ భద్రారెడ్డి మల్లికార్జున్ నాయకులు ఉన్నారు.



# హలో కామ్రేడ్ చలో ఖమ్మం పోస్టర్ అవిష్కరణ

## కొమ్ము భాస్కర్ పిలుపు




**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** నెల 18న నిర్వహించ బోయే సిపిఐ వందేళ్ల శతజయంతి ఉత్సవాలను జయ ప్రదం చేయాలని కొరుతూ బుధవారం అక్కన్నపేట మండల గౌరవెల్లి గ్రామంలో హలో కామ్రేడ్ చలో ఖమ్మం వాల్ పోస్టర్‌ను మండల కార్యదర్శ కోమ్ము భాస్కర్ పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్బంగా బాస్కర్ మాట్లాడుతూ భారత దేశం స్వతంత్రం రాక ముందు ఉద్భంవించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసిన ఘన చరిత్ర కల్గిని సిపిఐ పార్టీ వందేళ్ల ఉత్సవాలను నిర్వ హించే భారీ బహిరంగ సభలో హుస్నాబాద్ ప్రాంతం నుండి రైతు , కూలీలు, యువజన సంఘులు,పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అత్యధిక సంఖ్యలో పాల్గోనాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. జాతీయ ప్రజా తంత్ర విప్లవ లక్ష్యంగా సోషలిజం ధ్యేయంగా సామా జిక న్యాయం కోసం సిపిఐ పార్టీ కీలక పాత్ర పోశించిందిని అన్నారు. అనాటి స్వతంత్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ప్రత్యేక పాత్ర పోశించిన ఘనత సిపిఐదని అన్నారు. నేడు ఎంతో మంది అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం సాకారం అయిందని త్యాగాలతో వచ్చిన తెలంగాణలో పేదలు నిరుపేదల ఎంతో మంది నిరు ద్యోగ యువతి యువకులు అశించిన ఫలితం దొరకటం లేదని అవేద వ్యక్తం చేశారు. అందుకే సిపిఐ పార్టీ బలం బలగం ను నేడు ఖమ్మంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాల్లో అధిక సంఖ్యంలో పాల్గోన్ని ఎర్ర జెండకు పూర్వవైభవం తెవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోతె అదాం, దోడ్ల రమణారెడ్డి, మజ్జిగ రాజయ్య, శివ, సుంకరిఅనిల్‌కుమార్‌లు పాల్గోన్నారు.

# లాంగ్ జంగ్‌లో మొదటి స్థానం, కోకోలో మూడో స్థానంలో నిజాంపేట విద్యార్థులు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం జరుగుతున్న పీఎంశ్రీ పాఠశాలల క్రీడాపోటీలలో పీఎంశ్రీ నిజాంపేట్ పాఠశాల విద్యార్థులు ఖోఖో క్రీడలో మూడో స్తానం, బాయ్స్ లాంగ్ జంప్ లో కార్తీక్ గౌడ్ ప్రధమ స్తానం సాధించారని నిజాంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్.యం మహేందర్, పి.డి ప్రవీణ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా పర్యావేక్షణ

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సురక్షితమైన ఆహారం, ప్రజలకు అందేలా పర్యావేక్షణ చేయాలని. జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పుడ్ సెప్టీ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించటమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో పనిచేసే వంట సిబ్బందికి చిన్నపిల్లలకు ఆహారం అందించే అంగన్‌వాడీ కార్యకర్తలకు దశల వారిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే వారికి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గల హోటళ్లు. రెస్టారెంట్లు.ఇతర ఆహార పదార్థాలు విధిగా అనుమతులు పొంది నియమనిబందనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేలా పర్యావేక్షించాలని ఆదేశించారు. తనిఖీలో భాగంగా నిత్యవసర వస్తువులు., నూనేలు, ఇతర పదార్థాలు తప్పనిసరిగా క్షుణ్ణంగాతనికీ చేసి వారిమీద శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి ద్వారా ఇంకా ఎక్కువమందికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆహారం చాల ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. అధికారులు, ఆహార వ్యాపారులు ఇతర సంస్థల నియమనిబంధనలు పాటించి మంచి సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలన్నారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్. జిల్లా పంచాయతీ అధికారి రవీందర్. పుడ్‌సెప్టి అధికారి జయరాం, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీని రద్దు చేసే అధికారం ఎవరికీ లేదు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** వీర శైవ కుల సంఘం జిల్లా కమిటీని రద్దు చేసే అధికారం మండల కమిటీలకు ఉండదని,నూతన కమిటిని ఎన్నుకొనే వరకు పాత కమిటీనే కొనసాగుతుందని వీర శైవ లింగబలిజ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆకుల భద్రప్ప,జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్,పట్టణ గౌరవ అధ్యక్షుడు శివప్ప అన్నారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ కొద్ది మంది జిల్లా కమిటీని రద్దు చేశామని చెప్పుకుంటున్నారని జిల్లా కమిటీ రద్దు చేయబడలేదని అన్నారు. నూతన కమిటి ఏర్పాటు చేసే వరకు పాత కమిటి గౌరవ సభ్యులే కొనసాగుతారని,ఇది సమిష్టిగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కొంత మంది వ్యక్తులు విభేదాలు తీసుకురావడానికి లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో నూతన కమిటిని ఎన్నుకొని సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. సంఘం కాల పరిమితి మాత్రమే ముగిసిందని రద్దు చేయబడలేదని గుర్త చేశారు. మాజీ అధ్యక్షుడు శంకరయ్య,యాదగిరి,సభ్యులు గౌరయ్య,ఉమాపతి,నాగరాజు,రాజు,వీరేశం పాల్గోన్నారు.

# పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల

## సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదలకు రోగనిరోదక శక్తిని పెంపొందించడానికి దోహదపడుతుందని సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని గూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రాసనం,అక్షరాభ్యాసం చేయించి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. వార్డు బాలింతలు,గర్భిణీ స్త్రీలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బంజార భవన్‌కు నిధులు ఇస్తా కేంద్ర మంత్రి హామీ



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ డివిజన్‌లో కేంద్రలో అసంపూర్తిగా ఉన్న బంజార భవన్‌కు నిధులు కేటాయిస్తానని కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. బుధవారం హుస్నాబాద్ బంజార నాయకులు కరీంనగర్‌లో అయన స్వగృహంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. హుస్నాబాద్ బంజార భవన్‌కు 3కోట్లు కేటాయించాలని కోరారు. హుస్నాబాద్‌లో నిర్మించిన భవనం అసంపూర్తిగా ఉందని భవన్ పూర్తి చేయుటకు మీ సహకారం ఎంతో అవసరమని వారు కోరారు. గతంలో తెలంగాణ బీ సీ రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 50 లక్షలు కేటాయించారని తెలిపారు. మిగిత పని పూర్తి చేయుటకు మరో 3 కోట్లు కావాలని కోరగా అందకు మంత్రి మిశ్రమంగా స్పందించారు. మంత్రి స్పద్న పట్ల గిరిజన సంఘాల నాయకులు ధన్యావాదాలు తెలిపారు. బిజెపి నాయకులు రాంగోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు భూక్య శ్రీనావాస్, మాజీ కైన్సిలర్లు దోడ్డి శ్రీనివాస్, లక్ష్మన్‌నాయక్, అర్జున్‌నాయక్, రాందాస్‌నాయక్, తిరుపతి నాయక్, మోహన్‌నాయక్, సుధాకర్ నాయక్, తదితరులు పాల్గోన్నారు.

# చిత్రగుప్త దేవాలయానికి రూ. 2లక్షల విరాళం

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవా సమితి చైర్మన్ కొత్తపల్లి సతీష్

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** కందికల్ గేట్ భాగ్యనగరము చిత్రగుప్త దేవాలయంను ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవా సమితి చైర్మన్ కొత్తపల్లి సతీష్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆ దేవాలయంలో ధ్వజ స్తంభం పునర్మించడాకి ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవా సమితి చైర్మన్, జనగామ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్తపల్లి సతీష్ 2 లక్షల 116 రూపాయలను విరాళంగా ఆ దేవాలయం చైర్మన్ గుర్రం సుధాకర్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా చిత్రగుప్త దేవాలయం ప్రధాన అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం కొత్తపల్లి సతీష్‌ను ఆలయ కమీటీ తరుపున ఘనంగా సన్మానించారు. చిత్రగుప్త దేవాలయం ధ్వజ స్తంభం నిర్మాణానికి పూర్తి కర్చును కొత్తపల్లి సతీష్ కుమార్ అందించడం గొప్ప విషయం అని కినియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుర్రం సుధాకర్ రెడ్డితో పాటుగా, ప్రెసిడెంట్ రాకేశ్, గురు స్వామి అశోక్ రెడ్డి, మహేష్, హరిచంద్ర నాయక్ పాల్గోన్నారు.



# అయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడి, అధిక ఆదాయం

## మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి, అధిక ఆదాయం వస్తుందని.. గత మూడేండ్లలో మంచి దిగుబడి రావటం శుభసూచకమని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. మూడేండ్లు సాగుచేసిన రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. బుధవారం సిద్దిపేట నియోజకవర్గంలో అయిల్‌ఫామ్ సాగుచేస్తున్న రైతులు, అయిల్‌ఫెడ్ అధికారులతో మాజీ మంత్రి హరీష్‌రావు టెలికాన్పరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మొదటల్లో అయిల్ ఫామ్ సాగు అంటే భయం, అనుమానం ఉండేదని. ఇప్పుడు ఆయిల్‌ఫామ్ సాగుచేద్దామని చాల మంది రైతులు ముందుకువస్తున్నారన్నారు. గత మూడేండ్లలవో సాగుకు మంచి దిగుబడి రావటం శుభసూచకమన్నారు. కెసిఆర్ ఆశీస్సులతో సిద్దిపేట నర్మెట్ట ప్రాంతంలో అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ పూర్తి దశకు వచ్చిందన్నారు. ఇక్కడ రిఫనరీ అంటే మంచి నూనే,వంట నూనే ఇక్కడే సిద్దిపేట బ్రాండ్ పేరుతో ప్యాకింగ్ అయ్యేలా ఏర్పాటు చేసుకుందామన్నారు. ఇక్కడ మంచి నూనే తయారవుతుంటే రైతులకు పంపే అవకాశం ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అయిల్ ఫామ్‌పై 50 శాతం సుంకం తగ్గించిందని, దీంతో రైతులకు గెలపై 2వేల నుండి మూడు వేలక వరకు నష్టం అయి గెలకు సరైన రేటు రాలేదన్నారు. ఫామాయిల్ తోటలు ఎరువులు, నీటియజమాన్య పద్ధతులపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మూడు సంవత్సరాలు దాటిన రైతు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి మొక్కకు యూరియా 650 గ్రాములు, సింగిల్ సూపర్ పాస్పెట్ 1000 గ్రాములు, పోటాష్ 500 గ్రాములు. తప్పకుండ వేయాలన్నారు. తర్వాత 10 రోజులకు ప్రతి మొక్కకు 250 గ్రాముల ఎంజిఎస్‌ఓ సంవత్సరకు రెండు సార్లు వేయాలన్నారు. తదుపరి 10 రోజుల తర్వాత ప్రతి మొక్కకు 50 గ్రామాల భోరాన్ సంవత్సరంకు రెండు సార్లు వేయాలని సూచించారు.

# 9,10వ వార్డు ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కరించాలి

సిపిఎం పట్టణ కార్యదర్శి
హన్మకొండ శ్రీధర్



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోనీ 9వ వార్డు 10 వార్డు ప్రాంతాల్లో 5 రోజులుగా నల్లాలు రాకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. 9 వార్డు, 10 వార్డులో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ 9 వార్డు 10 వార్డు ప్రాంతాల్లో 5 రోజులుగా నల్లాలు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది ఎదుర్కోటున్నారని, ప్రజలు నిత్య అవసరాలు తీర్చుకొవాడని కూడా నీళ్ల లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. 10 వార్డు 9 వార్డు లో 3 బోరింగ్ లు ఉన్నాయని, ఇందులో 2 బోరింగ్ లు పాడైపోయి 5 నెలల నుండి మున్సిపాలిటీ అధికారులకు చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నరని ఈరోజు వరకు కూడా వాటిని రిపేర్ చేసిన పరిస్థితి లేదన్నారు. ఐదు రోజుల నుండి నీళ్ల రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతుంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూపాల్సినటువంటి మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. పైపులైన్లు పగిలి నల్లాలు రావడంలేదని చెప్తున్నా మున్సిపాలిటీ అధికారులు, ట్యాంకర్లతో నైనా మంచినీటి సౌకర్యాలు ప్రజలకు అందించే ప్రయత్నం చేయాలని కోరారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి రేపటి లోపు నల్లాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరిపడా చేయాలని, పాడైపోయిన బోరింగ్ లను బాగు చేయాలని లేకపోతే, వార్డు ప్రజలను ఐక్యం చేసి మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కమిటీ సభ్యులు, ఇప్ప సతీశ్, తెలకపల్లి లక్ష్మి నారాయణ, వార్డ్ ప్రజలు, కొలువుల రజిత, ఇప్ప రజిత, ఎడ్ల మణెమ్మ, సుమిత్ర, కీర్తన, పుట్ట భూలక్ష్మి , భూమిక, వనిత, జహీరాబేగం పాల్గొన్నారు.

## 11నుండి హజరత్ మాషూక్ ఎ రబ్బాని 470వ దర్గా ఉత్సవాలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతంలో ఉన్న హజరత్ మాషూక్ ఎ రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను ఈ నెల 11, 12, 13వ తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి నవీద్ బాబా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మాషూక్ ఎ రబ్బాని దర్గాలో ఉత్సవాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నవీద్ బాబా మాట్లాడుతూ జనవరి 11వ తేదీ సాయంత్రం 5గంటలకు దర్గా పీఠాధిపతి నివాసంలో ఫాతిమాతో ఉరుఫ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయని 12వ తేదీన రాత్రి 9గంటలకు సందల్ సాని, ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు. 13వ తేదీన ఖురాన్ పఠనం అనంతరం హజ్రత్ సయ్యద్ షా హైదర్ ఇల్లాలుద్దీన్ ఖాద్రి జిలానీకి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా వివిధ దేశాల నుండి సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు జిల్లా అధికారులు సమన్వయంతో అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరత్ మాషూక్ ఎ రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా కోరారు.

## నిరుపేద కుటుంబానికి ఎస్ఆర్ఆర్ చేయూత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన ఐత భగవాన్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి బుధవారం బిఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పంపించిన 5వేల ఆర్థిక సాయంగా అందజేశారు.బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతాకు ల రంగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, గ్రామ పార్టీ ప్ర ధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ నాయకులు చందు మల్లేష్, గజవెల్లి ప్రసాద్, ఎండి యూ సఫ్, సంకినేని ఎల్లస్వామి, ఐత కుమార్, పిరని వెం కన్న, ఐత రవి, చందు లక్ష్మ ణ్, ఐత జంపి, గారే విష్ణు, గారే నరేష్, రాకేష్, పాల్గొన్నారు.

# మహిళా బ్యాంకులో రంగవల్లుల పోటీ



**ప్రజాపక్షం /నర్సంపేట :** పాకాల మహిళా బ్యాంకులో రంగవల్లుల పోటీలు మ్యాక్స్ అధ్యక్షులు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విభిన్న రకాల ఆలోచనలతో మహిళలు తీర్చిదిద్దిన అందమైన రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 100 మంది పైగా మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొదటి బహుమతి తాటిపాముల నాగలక్ష్మి , రెండవ బహుమతి క్యాథమ్ స్రవంతి, మూడవ బహుమతి గుమ్మపెల్లి శైలజ లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, దేవులపల్లి వాణి, గుడిశాల వనజ, బొమ్మగాని మంజుల, గొర్రె రాదా, కీసర విజయ, ప్రసన్న, నల్ల భారతి, గుడిపూడి అరుణ, గుర్రపు అరుణ, పెండెం స్పందన, పాలడుగుల అనిత తో పాటు పాల్గొన్నారు.

## కెఎంసిలో వైద్య విద్యార్థులకు క్రితి 3.0 ఈవెంట్స్




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని కెఎంసి ఎన్ఆర్యు ఎస్ఏ అలుమని ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న క్రితి 3.0 అకాడమిక్ ఈవెంట్ విజయవంతం చేయాలని కెఎంసి ప్రిన్సిపాల్ సంధ్య రాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి మాట్లాడుతూ ఇట్టి ఈవెంట్స్ 2023వ సంవత్సరంలో ప్రారంభమయ్యాయని, మొదటి సంవత్సరం 50 మంది పిజి, యూజి మెడికల్ స్టూడెంట్స్ మాత్రమే హాజరుకాగా, రెండవ సంవత్సరం సుమారు 500 మంది పిజి, యుజి మెడికల్ స్టూడెంట్స్ హాజరయ్యారని ఈ సంవత్సరం సుమారుగా వేయి మంది మెడికల్ విద్యార్థులు హాజరై తమ, తమ సృజనాత్మకమైన కొత్త ఈవెంట్స్‌తో హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. 8, 9 తేదీల్లో కెఎంసిలో జరిగే ఈవెంట్స్‌కు దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ సమావేశంలో ఈవెంట్స్ ఇన్‌చార్జి, ఆర్గనైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు అయ్యప్ప స్వాములు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన ఆనందయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నెక్కొండ మాజీ ఎంపిపి గట్టిక అజయ్ కుమార్, ప్రముఖ జర్నలిస్టు రంజిత్‌తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు బుధవారం రైలు మార్గంలో శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా మిత్ర బృందం, గ్రామస్తులు కలిసి అయ్యప్ప కీర్తనలు ఆలపిస్తూ భక్తిశ్రద్ధలతో స్వాములను సాగనంపారు. స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో నెక్కొండ పరిసరాలు భక్తిమయంగా మారాయి. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో యాత్ర సుఖ సమృద్ధిగా సాగాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.

## ఒద్యారం హైస్కూల్‌లో జిపి పాలకవర్గానికి సన్మానం

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని ఒద్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో విధ్యార్థులతో పరిచయ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థుల ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విధ్యార్థులు వార్డు వారీగా గ్రామపంచాయతీ కార్యాలయానికి సమస్యలను వివరించారు. స్ట్రీట్ లైట్లు వెలగకపోవడం వంటి సమస్యలను తెలియజేశారు.ఎంఈవో ప్రభాకర్‌రావు, గౌరీ రమేష్, పంచాయతీ కార్యదర్శి రేణుక, కారోబార్ ఉదయ్ కుమార్, సర్పంచ్ చౌడబోయిన ఉమా మధు, ఉపసర్పంచ్ పండుగ గగన్ కుమార్, అశోక్ కృష్ణ, మాధవి, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## వెనిజులా అధ్యక్షుడిని అతని సతీమణిని వెంటనే విడుదల చేయాలి

బికెయంయు జాతీయ
కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



**ప్రజాపక్షం / వరంగల్ :** వెనుజులా దేశంపై అమెరికా అక్రమంగా దాడి చేసి దేశ అధ్యక్షుడు మధురోను, ఆయన సతీమణిని అర్ధరాత్రి కిడ్నాప్ చేసి అరెస్టు చేసి అమాంతం ఎత్తుకెళ్లి అమెరికాలో నిర్బంధించడాన్ని ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగాఖండించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. స్వతంత్ర సార్వభౌమ దేశమైన వెనుజులాపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కక్ష కట్టి బలం ఉన్న వాడిదే బర్రె అన్న చందంగా వ్యవహరించడం క్షమించరానిదన్నారు. మొత్తం ప్రపంచ చమురు నిల్వలలో 20 శాతం వరకు ఉన్న వెనిజులాపై కన్నేసిన ట్రంపు తమ దేశ బడా కంపెనీలకు వాటిని దోచి పెట్టేందుకే ఈ దుశ్చర్యకు పాల్పడిన దనుటలో సందేహం లేదన్నారు. 20 ఏళ్ల క్రితం నాటి అధ్యక్షుడు చావేజ్ చమురు కంపెనీలను జాతీయం చేసి ఆ సంపదను దేశ ప్రజలకు చెందే విధంగా అమలు పరచడన్నారు. ఆ విధానాన్ని కొనసాగిస్తున్న మధురో పై అసంబంధమైన ఆరోపణలు మోపి అమెరికా కోర్టులో విచారించడం, క్యూబా మెక్సికో గ్రీన్లాండ్ కొలంబియా ఇరాన్ లపై దాడి చేస్తానని బెదిరించడం దుర్మార్గమన్నారు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచంలోని అనేక దేశాలు, అమెరికాలోని పార్లమెంట్ సభ్యులు ,ప్రజలు ట్రంప్ దుశ్చర్యలను ఖండించారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే మన భారత ప్రధానమంత్రి ఖండించకుండా మౌనంగా ఉండడం ట్రంప్ ను సంతోష పెట్టేందుకేనా అని ప్రశ్నించారు. దీనివలన మన దేశ ప్రతిష్ట దిగజారుతుందని ఇప్పటికైనా అమెరికా చర్యలను ఖండిస్తూ వెనిజులా అధ్యక్షుడిని,ఆయన సతీమణిని విడుదల చేయాలని ఆయన చేశారు.

## యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మాదన్నపేట దుబ్బ కాలువ తూము వద్ద బుంగపడ్డ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేసి, రైతులకు యాసంగి పంట కొరకు నీటిని తక్షణమే విడుదల చేసేలా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు కొత్తకొండ రాజమౌళి ,ఏఐకేఎఫ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం , మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య డిమాండ్ చేశారు . మాదన్నపేట దుబ్బ తూము వద్ద జరుగుతున్న పనులను వారు బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నారు పోసుకునే అదును దాటిపోతున్నందున రైతుల్లో ఆందోళన ప్రారంభమైందని, ఈ పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి దుబ్బకాలువ నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వానకాలం పంట కూడా రైతులకు అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టాలను మిగిల్చిందని, యాసంగి పంటకైన సమయానికి అనుకూలంగా నీటిని విడుదల చేస్తే రైతులకు కొంత మేలు జరుగుతుందన్నారు .

## ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించాలిః ఎంపిడిఓ



ప్రజాపక్షం / జన్నారం : జన్నారం మండలంలో జరిగిన సర్పంచ్, వార్డు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని ఎంపిడిఓ ఉమర్ షరీఫ్ తెలిపారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోటీ చేసిన వ్యక్తులు ఖర్చుల వివరాలను అధికారులకు అందించాలని, ఎన్నికల్లో గెలిచినా ఓడినా అభ్యర్థులు శుక్రవారంలోగా ఖర్చుల వివరాలను తమకు అందజేయాలని కోరారు.

## బిసి సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలి



ప్రజాపక్షం/జన్నారం : బిసి సబ్ ప్లాన్ అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా విభాగం అధ్యక్షుడు ఎండి ఇలియాస్ కోరారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంచార్జ్ ఎంఆర్ఓ రామ్మోహన్ కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న, జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు సబ్ ప్లాన్ అమలు అత్యవసరమని పేర్కొన్నారు.

## బిజెవైఎం మండల నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండల బిజెవైఎం నూతన కమిటీని మండల అధ్యక్షుడు కందుల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నియమించారు. ఉపాధ్యక్షుడిగా అక్షయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేష్, కార్యదర్శిగా రాజు, సోషల్ మీడియా సభ్యుడిగా రంగు రాకేష్, కార్యవర్గ సభ్యులుగా కొండపర్తి వేణు, అనిల్, పుట్టకొప్పుల నరేష్, అనిల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేసి మండలంలో బిజెపి బలోపేతానికి దోహదపడతామని పేర్కొన్నారు.

# కంకర రోడ్డును బాగుచేయండి



ప్రజాపక్షం / సిర్పూర్ (టి) : మండల పరిధిలోని కంకర రోడ్డును వెంటనే బాగుచేయాలని కంకర రోడ్డు వలన దుమ్ము ధూళితో విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లి దండ్రులు అధికారులను డిమాండ్ చేశారు. పాఠశాలకు వెళ్లే ప్రధాన మార్గంగా ఉన్న కంకర రోడ్డుపై వాహనాల రాకపోకల వల్ల దుమ్ము దట్టంగా ఎగిసిపడుతుండడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రత్యేకించి ఉదయం, సాయంత్రం వేళల్లో దుమ్ము కారణంగా విద్యార్థులకు శ్వాస సమస్యలు, కంటి మంటలు వస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు, కాలినడకన వెళ్లే విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని, వాహనాలు వెళ్లేటప్పుడు కంకర రాళ్లు తగిలి గాయాలవుతున్నాయని తెలిపారు. గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని, అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## గంగాపూర్ జాతర ఏర్పాట్లపై ఎస్‌పి నితికా పంత్ సమీక్ష



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : గంగాపూర్ జాతరను శాంతియుతంగా, సక్రమంగా నిర్వహించేందుకు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి నితికా పంత్ బుధవారం గంగాపూర్ ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆలయ పరిసరాల్లో బందోబస్తు, రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ నిర్వహణపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. జాతర సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాతరను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, రెబ్బెన సిఐ సంజయ్, ఎస్ఐ వెంకటకృష్ణ పాల్గొన్నారు.

## ఐదవ రోజు మున్సిపల్ కార్యాలయ దిగ్బంధం



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరుకోగా మున్సిపల్ కార్యాలయం దిగ్బంధం ఐదవ రోజు కొనసాగుతోంది. ఐదు నెలల పెండింగ్ వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ బకాయిలు చెల్లించాలని కోరుతూ కార్మికులు చేస్తున్న ఆందోళనకు ప్రజాసంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కాగజ్ నగర్ మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెల వేతనాలతో పాటు సుమారు రెండు కోట్ల పిఎఫ్, ఇఎస్ఐ బకాయిలను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు స్పందించకుంటే జనవరి 3న ప్రారంభమైన ముట్టడిని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిల్వ ఉంచిన ఆహారం విక్రయిస్తే కఠిన చర్యలు



ఫుడ్ ఇన్ స్పెక్టర్ వాసురాం

ప్రజాపక్షం / జన్నారం :ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని, కల్తీ నూనెలు వాడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసురాం హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని పలు హోటళ్లు, బేకరీలలో బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను, పాడైపోయిన వస్తువులను విక్రయించరాదని స్పష్టం చేశారు. లాభాపేక్ష కోసం నాణ్యత లేని సరుకులు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలోని స్వీట్ హౌస్‌లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. వంట గదులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించి వ్యాపారం చేస్తే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా అనుమానం ఉన్న కొన్ని ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపినట్లు వెల్లడించారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## గోదావరి జలాలను సేకరించిన మెస్రం వంశీయులు



ప్రజాపక్షం / జన్నారం : ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో జరిగే నాగోబా జాతర అంకురార్పణ కోసం మెస్రం వంశీయులు గోదావరి గంగా జలాలను సేకరించారు. బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు శివారులో ఉన్న గోదావరి తీరానికి పాదయాత్రగా చేరుకొని వారు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర జలాలను సేకరించి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయులు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు



ప్రజాపక్షం / తిర్యాణి : అధికారుల నిర్లక్ష్యంతో దెబ్బతిన్న రోడ్లకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం మంగి సర్పంచ్ రాయి సిడం వినోద్ తన సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. హోస్టల్ గూడ నుండి పటేల్ గూడ, పటేల్ గూడ నుండి గుట్టగూడ వెళ్లే మార్గాల్లో రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, అంబులెన్స్ రాకపోకలకు ఆటంకం కలగడంతో పాటు వాహనాలు తరచూ చెడిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో సర్పంచ్ స్పందించి బుధవారం తన సొంత ఖర్చులతో మొరం పోయించి మరమ్మతులు చేయించారు. ప్రజల కష్టాలు చూడలేకే తాను ఈ పని చేశానని సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ చొరవను గ్రామస్తులు ప్రశంసించారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ప్యానెల్ బృందం



ప్రజాపక్షం / సిర్పూర్ (టి) : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని గోవిందాపూర్, మాకిడి, లింబుగూడ, రావణపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బుధవారం విద్యాశాఖ ప్యానెల్ బృందం సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా ఈ బృందం పాఠశాలల్లోని బోధన విధానం, మౌలిక వసతులను సమగ్రంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలుపై వారు సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేసేందుకు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ లక్ష్మణ్, సభ్యులు కిరణ్‌కుమార్, దామోదర్, ప్రధానోపాధ్యాయులు రజిత, శ్రావణి, ఉపాధ్యాయులు జలపతి, రాము, కార్తీక్, సరిత పాల్గొన్నారు.

## కమీషన్లు రావనే కాంగ్రెస్ వ్యతిరేకత

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



ప్రజాపక్షం/మంచిర్యాల : ఉపాధి హామీ పనుల్లో కమీషన్లు రావనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి జి రామ్ జి బిల్లును కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. బుధవారం మంచిర్యాల జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు మరిన్ని పని దినాలు కల్పించి ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యంతో కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు బిల్లుపై అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఉన్న 100 పని దినాలను 125 రోజులకు పెంచి గ్రామీణప్రాంత ప్రజలకు ఆర్థిక లబ్ధిచేకూర్చేలా బిల్లును రూపొందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, గోలి రాము, రవీందర్ రావు, సత్తన్న, శ్రీదేవి, కమలాకర్ రావు, సతీష్ రావు, తిరుపతి, వెంకట రమణ రావు, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రమేష్, శ్రీశైలం, స్వామి రెడ్డి, హరిగోపాల్, రవి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.